

ప్రమాదకరంగా ప్రయాణం

ప్రజాశక్తి - జగ్గంపేట

'ఆర్‌టిసి ప్రయాణం సురక్షితం సుఖవంతం' అనేది ఒకప్పటి మాట. ప్రస్తుతం ఆర్‌టిసిలో ప్రయాణం ప్రమాదకరం అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆర్‌టిసి ప్రయాణాలు అధికం అయ్యాయి. అయితే పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉద్యోగులు ఫుట్ బోర్డు ప్రయాణం చేయాల్సి వస్తుంది. రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాలని విద్యార్థులు, ఉద్యోగులు కోరుతున్నారు.


బస్సు ఫుట్ బోర్డు వద్ద విద్యార్థులు

కల్తీ నెయ్యికి అడ్డే లేదా..?

-ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం
-యథేచ్ఛగా తయారీ, అమ్మకాలు
-తాత్కాలిక చర్యలకే అధికారులు పరిమితం


పిఠాపురంలో స్వాధీనం చేసుకున్న కల్తీ నెయ్యితో ఉన్న డబ్బాలు(ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుగా జిల్లాలో పలుచోట్ల కల్తీ నెయ్యి యథేచ్ఛగా తయారవుతోంది. ప్రజల ఆరోగ్యాలను పూర్తిగా హరిస్తున్న కల్తీ నెయ్యి తయారు చేసే నిర్వాహకులు ఎప్పటికప్పుడు రెచ్చిపోతున్నారు. కొందరు అధికారులు, అధికార పార్టీ నేతల అండదండలతో కల్తీని తయారు చేయడమే కాకుండా మార్కెట్లో విక్రయాలు జరిపేసుకుంటున్నారు. పెద్ద ఎత్తున మామూళ్లు ముట్టజెప్పుతూ ఈ దందాను నిత్యం కొనసాగిస్తుండడం పలు విమర్శలకు తావిస్తోంది. తాజాగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం పట్టణంలో కల్తీ నెయ్యి రాకెట్ మరోసారి గుట్టు రట్టయింది. గడచిన కొన్ని నెలల వ్యవధిలోనే రెండు సార్లు కల్తీ నెయ్యి తయారు చేస్తున్న వ్యవహారం బయటపడింది. అయినా అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ కల్తీ నెయ్యి తయారీని అరికట్టలేకపోతున్నారు. అడపా దడపా దాడులు చేసి నామమాత్రపు చర్యలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ నెయ్యి రాకెట్‌ను అడ్డుకునేవారు లేరా అనే ప్రశ్నలు ఈ సందర్భంగా ఉదయిస్తున్నాయి.

రసాయనాలు, కొవ్వు పదార్థాల వినియోగం

వివిధ రసాయనాలను, కొవ్వు పదార్థాలను వినియోగిస్తూ తయారు చేస్తున్న కల్తీ నెయ్యి వలన ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నా అధికారులు అరకొర చర్యలకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని ఖరీదైన హోటళ్లతో పాటు రుచికరమైన టిఫెన్ స్టాల్స్, బిర్యానీ పాయింట్లు, పేరుగాంచిన స్వీటు దుకాణాల్లో కల్తీ నెయ్యి విచ్చలవిడిగా వినియోగిస్తున్నారన్న విమర్శలు వినియోగదారుల నుంచి వినిపిస్తున్నాయి. గతేడాది అక్టోబరులో పిఠాపురం పట్టణంలో కల్తీ నెయ్యి పట్టు పడడం కలకలం రేగింది. స్థానిక లయన్స్ క్లబ్ ఏరియాలో ఓ ఇంట్లో డబ్బాలలో ఉంచిన కల్తీ నెయ్యిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో మున్సిపల్, పోలీసు అధికారులు తనిఖీలు చేపట్టగా జంతువుల కొవ్వు, డాల్డాతో చేసి నిల్వ ఉంచిన 315 కేజీల కల్తీ నెయ్యిని గుర్తించామని అధికారులు ప్రకటించారు. దానిని సీజ్ చేసి ధ్వంసం చేశామని తెలిపారు. తాజాగా ఈనెల 6న పిఠాపురం అన్నపూర్ణ థియేటర్ వెనుక మాధవనగర్‌లో ఓ ఇంట్లో పెద్ద ఎత్తున జంతు కొవ్వు నిల్వలను అధికారులు గుర్తించారు. పశువుల కొవ్వుతో నకిలీ నెయ్యిని తయారు చేసి ఆలయాలకు సరఫరా చేస్తున్నారని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. 21 డబ్బాలు కొవ్వు ఉన్నట్లు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపిచామని అధికారులు తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో పెద్దాపురం మండలం జి.రాగంపేటలో అంజి డెయిరీలో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు చేశారు. అక్కడ కల్తీ నెయ్యి రాకెట్ గుట్టురట్టు చేశారు. తయారీలో వెన్నను కాకుండా సన్‌ఫ్లవర్ ఆయిల్, వనస్పతి, కృత్రిమ నెయ్యి ఫ్లేవర్ ఏజెంట్, జాబిలాల్ సీడ్స్ (రసాయనాలు) తదితర వాటిని ఉపయోగించి కల్తీ నెయ్యిని తయారు చేస్తున్నట్లు గుర్తించారు.

పసుపచ్చ రంగులోకి మారితే కల్తీ

కల్తీ నెయ్యిని గుర్తించడం చాలా సులభం. నెయ్యిని కరిగించి ఒకసారి ఆ రంగుని పరిశీలిస్తే గోధుమ రంగులోకి మారితే అది స్వచ్ఛమైన నెయ్యి అని అర్థం. పసుపుపచ్చ రంగులోకి మారితే కల్తీ నెయ్యిగా పరిగణించాలి. అలాగే అరచేతిలో రాసుకుంటే చిన్న చిన్న గింజలుగా ఏర్పడితే కల్తీ నెయ్యిగా గుర్తించాలి. స్వచ్ఛమైన నెయ్యి అయితే చేతిలో కలిసిపోతుంది. మంచి నాణ్యమైన దేశీ నెయ్యి తీపి, రుచికరమైన వాసన కలిగి ఉంటుంది. నెయ్యి ఏదైనా విచిత్రమైన వాసన కలిగి ఉంటే, అది స్వచ్ఛమైనది కాదని అర్థం అని అధికారులు చెబుతున్నారు.


గండేపల్లిలో చలో కలెక్టరేట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పిఠాపురం, గండేపల్లి, జగ్గంపేట

నిర్మాణరంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం పిఠాపురంలోని రామా థియేటర్ సెంటర్ వద్ద జరిగిన సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ కుంచే చిన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు వీరబాబు, సత్యనారాయణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీరని ద్రోహం చేసిందన్నారు. అందుకు నిరసనగా అనేక రూపాల్లో పోరాటం చేసినా స్పందించలేదన్నారు. నాటి ప్రతిపక్ష నాయకులు, నేటి కూటమి ప్రభుత్వ పాలకులు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా నేటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడం లేదన్నారు. సంక్షేమ బోర్డు పునరుద్ధరణ, పరిహారం నిధులు మంజూరు, తదితర డిమాండ్ల సాధనకై ఈ నెల 20న నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగంలోని వివిధ విభాగాలకు చెందిన కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోరుకుర్తి సూరిబాబు, దంట్ల నాగేశ్వరరావు, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే గండేపల్లిలోని భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో చలో కలెక్టరేట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు పాల్గొని మాట్లాడారు. తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని, [illegible] రుణాలు విడుదల చేయాలని కోరుతూ చలో కలెక్టరేట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.మహేష్, వై.శ్రీను, పి.తాతారావు, కె.స్వామి, ఎస్.దుర్గయ్య పాల్గొన్నారు. అలాగే జగ్గంపేటలోని కిర్లంపూడి సెంటర్‌లో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి తెలగారెడ్డి శివ పాల్గొని కార్మికులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 20న జరిగే చలో కలెక్టరేట్‌లో పెద్దఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.రమణ, పి.ఉపులరాజు, ఎస్.అంజిబాబు, కె.వీరబాబు పాల్గొన్నారు.


పిఠాపురంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


జగ్గంపేటలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని సిరిపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి గొల్లపల్లి బుజ్జి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీతల నుకరాజు, మండల వ్యవసాయ అధికారి ఎవి రాజేష్, తహశీల్దార్ కె.కుశరాజ్, పిఎసిఎస్ అధ్యక్షుడు పెంటకోట మోహన్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.


ధాన్యాన్ని తూకం వేస్తున్న నాయకులు

బాధితురాలికి మందుల అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని హుస్సేన్‌పురం గ్రామంలో హృద్రోగి బాధితురాలు పుప్పాల ఏగులమ్మకు పంచాయతీ కార్యదర్శి, విఆర్‌ఒ, వేట్లపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పార్దేశ్ టిడిపి నాయకులు చల్లా బుజ్జి సమక్షంలో మందులను అందజేశారు. పి 4 బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగంగా ఆమెకు ప్రతీ నెల అవసరమైన మందులను ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అందించేందుకు హామీ ఇచ్చారు. ఆ హామీ అమలులో భాగంగా శుక్రవారం మందులను పంచాయతీ అధికారులతో ఆమెకు అందజేశారు.


మందులను అందజేస్తున్న పంచాయతీ అధికారులు

సిఐటియు మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

విశాఖపట్నంలో జరుగుతున్న అఖిలభారత సిఐటియు మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం సిఐటియు కన్వీనింగ్ కమిటీ సమావేశం ఉప్పాడలో కె.నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు నాయకురాలు సిహెచ్.పద్మ పాల్గొని మాట్లా డారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగు సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ కెవివి.సత్య నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నవంబర్ 20న కాకినాడ కలెక్టరేట్ దగ్గర జరిగే బిల్డింగ్ వర్కర్స్ చలో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెల్లంకి సత్యనారాయణ, వాసు, లక్ష్మి, ఆశజ్యోతి, మంగారత్నం, రామలక్ష్మి, కార్పెంటర్ వర్కర్స్ కార్యదర్శి ఉడతా వెంకట రమణ, ఎస్.సింహాచలం సిహెచ్.కృష్ణ పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

ఘనంగా బాలల దినోత్సవం

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం చిల్డ్రన్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ స్థానిక కలెక్టరేట్‌లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బారాజు, ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అంకిత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌ఆర్‌సి ఎస్‌డిసి జి.రత్నమణి, కలెక్టరేట్ ఎఒ ఎస్. రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. అలాగే సాలిపేట హిందూ స్పెషల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం ఆర్.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్‌జెడి జి.నాగమణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక ఉమెన్స్ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరాటే టీచర్ నాగదేవి పాల్గొని ఆత్మరక్షణ ట్రిక్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి మాట్లాడుతూ నిరంతరం నైపుణ్యంతో కూడిన విద్య నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్, స్టాఫ్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి.భూలక్ష్మి పాల్గొన్నారు. అలాగే స్థానిక నారాయణ హైస్కూల్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు చేసిన నృత్యాలు, స్కిట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ టిఎస్‌వి.నారాయణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే రాజీవ్‌గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రత, సామాజిక బాధ్యతలపై ట్రాఫిక్ సిఐ ఎన్.రమేష్, ఎస్‌ఐ సిహెచ్.కిషోర్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుక నిర్వహించారు. ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ సనపల సత్యనారాయణ, ఎం.భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్టూన్ల పోటీలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. బుద్ధా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు పాల్గొని మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ప్రభాకర్ వర్మ, మార్ని చిన్న, తదితరులు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** ఉప్పాడ, కొత్తపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **సామర్లకోట** ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక స్టేషన్ సెంటర్‌లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణ భగవాన్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, టిడిపి గౌరవధ్యక్షులు అడబాల కుమారస్వామి, ట్రాఫిక్ ఎస్‌ఐ గరగరావు పాల్గొన్నారు. అలాగే పిఎం బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ-2 పి.పుల్లయ్య, వార్డు కౌన్సిలర్ బలుసు శ్రీనివాసు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. **జగ్గంపేట** స్థానిక రెడ్ కాన్వెంట్‌లో బాలల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ డిస్టిక్ ఛైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే శ్రీ అమృత ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ప్రిన్సిపల్ లోవరాజు అధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల్లో విద్యార్థులు వేసిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. **ప్రత్తిపాడు** స్థానిక అఖిల్ పాఠశాలలో బాలల దినోత్సవం జరిగింది. ప్రిన్సిపల్ ఇనకోటి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ పాల్గొని మాట్లాడారు. చిన్నారులకు ఆటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు ఎక్సైజ్ ఎస్‌ఐ వంశీరామ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌ఛార్జ్ నాగశ్రీ, కళాశాల ప్రిన్సిపల్ పిడుగు హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కరప** గురజానపల్లి హైస్కూల్లో హెచ్‌ఎం ఎ.సాయిమోహన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత ఏడాది 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన లక్ష్మీప్రసన్నకు రూ.3000, పి.హారికకు రూ.2000, ఎం. జ్యోత్స్నకు రూ.1000 నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.వీరభద్రరావు, హైస్కూల్ హెచ్‌ఎం కె.త్రిమూర్తులు, ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్స్ యూత్ సభ్యుడు ఎర్రా విక్రమ్, విద్యార్థులు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బి పత్తిపాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం జరిగింది. పత్తిపాడులో జరిగిన కార్యక్రమంలో 16 మంది మెరిట్ బాలికలకు ఎస్‌బిఐ తుని రీజినల్ మేనేజర్ ప్రసాదరావు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సైకిళ్లను అందజేశారు. హార్వెస్ట్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు, స్కూల్ కరస్పాండెంట్స్ పి.సత్యమోహన్‌రెడ్డి, వి.సత్యానందరెడ్డి, ప్రిన్సిపల్ బి.అనిల్‌రవీంద్ర, పాల్గొన్నారు. **పెదపూడి** మండలంలోని సంపర, పుట్టకొండ, వేండ్ర, చింతపల్లి, కాండ్రేగుల, శహపురం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో వైసిపి రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, పిఎసిఎస్ ఛైర్మన్ తిబిరిశెట్టి ఆదినారాయణ, ఎంపిటిసి సభ్యులు శ్రీరామచంద్రమూర్తి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు.


ఐద్వా ఆధ్వర్యంలో కరాటే శిక్షణ ఇస్తున్న నాగదేవి


ప్రత్తిపాడులో అఖిల్ పాఠశాలలో నిర్వాహకులు


నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఇతరులు


పటవల సమగ్రాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పటవల పంచాయతీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. శుక్రవారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. బిసి పేటలో ప్లాట్ ఫామ్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, సిసి రోడ్డు నిర్మాణానికి రూ.4 లక్షలు, ఎస్‌సి పేట, శాంతమూల గ్రామాలలో సిసి రోడ్లకు మొత్తంగా రూ. 22 లక్షలతో మండల పరిషత్ నిధులు కేటాయించినట్లు తెలిపారు. టిడిపి నాయకుడు దంగేటి అన్వేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. పటవల సమగ్రాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ ఛైర్మన్ కొత్తూరు కాశీఈశ్వరుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు భజన సత్తిబాబు, మాజీ సర్పంచ్ కాలా సూరిబాబు, నాయకులు రాయుడు గంగాధర్, నడింపల్లి వినోద్, మేడిశెట్టిగోపాలకృష్ణ, రాయుడు అప్పారావు, పంచాయతీ కార్యదర్శి రామరాజు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి సునీత

కార్టూ'నిజం'



ఉపాధ్యాయ రంగంలో 27 ఏళ్ల ప్రస్థానం

ప్రజాశక్తి - గండేపల్లి

గిరిజన కుటుంబంలో పుట్టి ఎన్నో అడ్డంకులను ఎదుర్కొన్ని ఉపాధ్యాయునిగా కొనసాగుతూ ఎందరికో విద్యాబుద్ధులు నేర్పారు ఆయన ఉపాధ్యాయు నిగా, హెచ్‌ఎంగా, ఎంఇఒగా ఇలా బాధ్యతలు ఏదైనా సరే నిబద్ధతతో పనిచేసి శెభాష్ అనిపించుకుంటు న్నారు. గండేపల్లి ఎంఇఒ కెహెచ్.నాయక్ ఉపాధ్యాయరగంలోకి ప్రవేశించిన ఆయన నేటికి 25 వసంతాలు పూర్తి చేసుకున్నారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఆయన 10వ తరగతి వరకు తెనాలిలో ప్రభుత్వ పాఠశాలల్లో సాగింది. ఇంటర్ శ్రీహర్ష జూనియర్ కాలేజీ, డిగ్రీ అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో, బిఎస్‌సి బిఇడిని కూడా అక్కడే పూర్తి చేశారు. 2000లో ఓపెన్ కేటగిరిలో ఆయన ఉపాధ్యాయ కొలువును సాధించారు. తొలుత కాట్రేనికోన మండలం సారేపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా ఆయన ప్రస్తానం ప్రారంభమైంది. ఈ పాఠశాలను జడ్‌పి ఉన్నన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. 2005లో 10వ తరగతి విద్యార్థులు నూరుశాతం శాతం ఉత్తీర్ణత సాధించడంలోనూ ఆయన పాత్ర మరువలేనిది. అనంతరం అయినవిల్లి మండలం అయినవిల్లిలంకకు బదిలీ అయ్యారు. 2009లో గెజిటెడ్ హెచ్‌ఎంగా ఉద్యోగోన్నతి పొందారు. అడ్డతీగల మండలం గొంటువానిపాలెం పాఠశాలకు హెచ్‌ఎంగా బదిలీ అయ్యారు. అక్కడే ఎంఇఒగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. 2016లో గంగవరం బదిలీ అయ్యారు. 2017 ఫిబ్రవరి 9న గండేపల్లి ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఈ ఏడాది మండలంలోని ఉప్పలపాడు, ఎల్లమిల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ అయ్యేలా కృషి చేశారు. ప్రతి పాఠశాలకు బెంచీలు సమకూర్చడంలో విశేషమైన కృషి చేశారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రత్యేక దృష్టి సారించి విజయం సాధించారు. ఇలా నేటికా ఆయన 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని ఆయన ప్రజాశక్తికి వివరించారు.


ఎంహెచ్‌ఒ కెహెచ్.నాయక్


వేడుకలో భాగంగా కేక్‌ను కట్ చేస్తున్న నిర్వాహకులు

ఘనంగా ఫ్రెండ్స్ 2 సపోర్ట్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక సాయి ఐశ్వర్య మహిళా కళాశాలలో స్వచ్ఛంద రక్తదాతల సేవా సంస్థ(ఫ్రెండ్స్2 సపోర్టు)20వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌ఛార్జ్ గుమ్మళ్ళ శివప్రసాద్ రక్తదానం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించే విధంగా స్వచ్ఛంద రక్తదాతల సేవా సంస్థ అందిస్తున్న సేవలను వివరించారు. యువత రక్తదానంలో పాల్గొని సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ అభిలాష్, జి.రాజు, కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ దుర్గబాబు, ఎఒ అనిల్, డైరెక్టర్ కరణం శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ముద్రగడకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మాజీ మంత్రి, వైసిపి పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభంను మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, వైసిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ముద్రగడ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి చెల్లిబోయిన వేణు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను ఆపే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు, తోట రామకృష్ణ పాల్గొన్నారు.


ముద్రగడను పరామర్శిస్తున్న మాజీ మంత్రి వేణు

పెద్దిరెడ్డిపై బురద చల్లేందుకే ఆరోపణలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వైసిపి నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై బురద చల్లేందుకే డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆరోపణలు చేస్తున్నారని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శంచారు. పెద్దిరెడ్డి కబ్జా చేశారని ఆరోపిస్తున్న సదరు భూమి పెద్దిరెడ్డికి చెందిందేనని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ చలపతిరావు నిర్ధారించారని గుర్తుంచుకోవాలన్నారు. డిసిఎంకు అనుమానాలు ఉంటే డెహ్రాడూన్ నుంచి అటవీ శాఖ మ్యాప్‌లను తెప్పించుకోవాలని ఆమె సలహా ఇచ్చారు. చంద్రబాబు కళ్ళలో ఆనందం చేసేందుకే పవన్ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు.

నేరాలు ఘోరాలు

చైన్‌స్నాచర్ అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం

చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిని నుంచి రూ.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అమలాపురం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి రాహుల్ మీనా వివరాలను వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్న తరువాత సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సాధనాల వెంకటేష్ చైన్ స్నాచింగ్లకు పాల్పడుతున్నాడని తెలిపారు. దొంగిలించిన బంగారాన్ని తన అమ్మమ్మ ఇంటిలో సాధనాల వెంకటేష్ దాస్తూ అవసరం మేరకు ఖర్చు చేసుకుంటూ ఉండేవాడన్నారు. సాధనాల వెంకటేష్ ఐ.పోలవరం మండలం గుత్తెనదీవి స్వగ్రామమని, ఇతని అమమ్మ ఊరు రాయవరం మండలం చెల్లూరని తెలిపారు.. శుక్రవారం పోలీసులకు కె.గంగవరం మండలం వెంకటాయపాలెం వద్ద పోలీసులు రెక్కి నిర్వహిస్తుండగా నిందితుడు వెంకటేష్ దొరికాడన్నారు. 2023-2025 మధ్య కాకినాడ, కరప, ద్రాక్షారామం, వెంటూరు ప్రాంతాల్లో వెంకటేష్ ఆరు చైన్ స్నాచింగ్‌లు చేసినట్టు దర్యాప్తులో తేలిందన్నారు. నిందితుడు మాస్క్, టోపీ ధరించి, తన మోటార్ సైకిల్ నెంబర్ ప్లేట్ మార్చి, ఫోన్‌ను ఫ్లైట్ మోడ్‌లో పెట్టి, స్కూటీపై వెళ్తున్న మహిళలను టార్గెట్ చేస్తూ వారి మెడలోని బంగారు చైన్‌లను లాక్కొని పరారవుతూ వచ్చాడన్నారు. అరెస్ట్ సమయంలో అతని వద్ద నుంచి బైక్, 112.784 గ్రాముల బంగారం (5 బంగారు తాడులు, 10 గ్రాముల బంగారు ముక్క) స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసును పరిష్కరించడానికి గాను 250 సిసిటివి కెమెరాలను పరిశీలించి, 5 ప్రత్యేక బృందాలతో పనిచేసి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశామన్నారు. ఈ కేసుకు సంబంధించి రామచంద్రపురం సిఐ, ద్రాక్షారామం ఎస్ఐ, క్రైమ్ సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. ఈ కేసు చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ఎస్‌పి క్యాష్ రివార్డ్ అందించారు.

పాము కాటుతో మహిళ మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పాము కాటుకు గురై ఒక మహిళ మతి చెందిన సంఘటనపై పోలీసు కేసు నమోదు చేశారు. శుక్రవారం వారి వివరాలు ప్రకారం మండలంలోని వెలిచేరు గ్రామానికి చెందిన పల్లికొండ కుమారి(40) గురువారం రాత్రి సమయంలో పక్కింట్లో ఉన్న వారికి పాలు ఇవ్వడానికి వెళుతోంది. ఈ సమయంతో ఆమెను గుర్తుతెలియని పాము కాటుకు వేసినట్టు అనిపించడంతో వెంటనే విషయాన్ని భర్త అన్న వరానికి తెలియజేసింది. వెంటనే ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువకరించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - సీతానగరం

మండల కేంద్రమైన సీతానగరంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. విఆర్ఓ నందీశ్వరరావు ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారు. కైలాసగిరి ఇసుక రేవు నుంచి గొల్లల రేవు మీదుగా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందింది. అధికారులు తనిఖీకి వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న కొందరు ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు, అప్పటికే లోడ్ చేసిన ఇసుకను డంపింగ్ చేసి ఖాళీ ట్రాక్టర్లతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - కరప

మండలంలోని జడ్.భావారం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు గురువారం అర్థరాత్రి దాడి చేశారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు. వారి నుంచి రూ.38 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పి.మల్లవరంలో శుక్రవారం మహిళ మెడలో బంగారు పుస్తెలుతాడు దొంగలు చోరీ చేశారు. పోలీసు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రంగా విగ్రహం వద్ద తెల్లవారు జామున వాకలి తుడుస్తున్న నూకల నాగమణిని మోటారు సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు వచ్చి గాడిమొగ ఎలా వెళ్లాలని అడిగారు. దారి చెప్పిన తరువాత వంగి తుడుస్తున్న మహిళ మెడలో 2 కాసుల బంగారు పుస్తెలు తాడును లాక్కుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కోరంగి పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

జెసిబి, ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

చింతలపూడి కాలువ గట్టులను అక్రమంగా తవ్వుతున్న జెసిబి, ట్రాక్టర్లను సీజ్ చేసినట్టు ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని గుడ్డిగూడెం సమీపంలో చింతలపూడి కాలువ మట్టి గట్లను అక్రమంగా తవ్వుతున్న సమాచారంపై జెసిబి, మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి బైండోవర్ చేసినట్లు తెలిపారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పనసపాడు గ్రామంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిరం శుక్రవారం ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ కె.కరుణ అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో సర్పంచ్ చీకట్ల వెంకటేష్ మాట్లాడుతూ వారం రోజుల పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన ర్యాలీలు ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు అందరి సహకారంతో శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ సుగుణారెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ కార్యనిర్వహణాధికారి పి.సురేఖదేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్. సత్యవతిని అభినందించారు.

జీవనోపాధికి ఇబ్బంది లేకుండా చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ



పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు

మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఒఎన్‌జిసి అధికారులు, యానాం ఆర్ఎఒ అంకిత్, ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, యానం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఆగస్టు 22న జరిగిన ఒఎన్‌జిసి అగ్ని ప్రమాదం వలన మత్స్య సంపదకు అలాగే మత్స్యకారుల జీవనోపాధికి జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు ఏర్పాటు చేసిన సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సైంటిస్ట్ డాక్టర్ జోయ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే యొక్క వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ మత్స్యకారులకు మత్స్య సంపద దొరకపోవడం వల్ల చాలా ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ సముద్రం, నదులలో మత్స్య సంపద గణనీయంగా తగ్గిందన్నారు. ఇటువంటి అగ్ని ప్రమాదాలు వలన ప్రజలలో భయాందోళన కలుగుతుందని తెలిపారు. వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదం వల్ల ఏర్పడిన కాలుష్యం వల్ల మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుందన్నారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ ఒఎన్‌జిసి పైపులైన్ల ద్వారా మత్స్యకారుల జీవనోపాధికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఒఎన్‌జిసి ఇడి ప్రబల్‌సేన్‌గుప్తా మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు సంభవించకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. మరమ్మతులకు స్థానికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

బాధ్యతలు స్వీకరించిన కమిషనర్

ప్రజాశక్తి - యానాం



ఆర్ఎఒను సత్కరిస్తున్న కమిషనర్

యానాం మున్సిపల్ కమిషనర్‌గా శుక్రవారం అద్దంకి మల్లికార్జున రావు ఆదనపు బాధ్యతలు చేపట్టారు. యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా ఆయన విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎఒ అంకిత్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు.

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తి సంయుక్తంగా స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో చిల్డ్రన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ అంకిత్‌కుమార్ మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకర్‌రావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ఎస్.రాజేంద్ర, మిషన్ శక్తి కోఆర్డినేటర్ రిపిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత బియ్యం పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి - యానాం

యానాంలో ఉచిత బియ్యం పంపిణీ పథకం పున్హప్రారంభమైంది. మే నెలలో బియ్యం పంపిణీ కాగా ఆ తర్వాత వివిధ కారణాలతో నిలిచిపోయింది. బిపిఎల్ కార్డులకు 20 కిలోలు, ఎపిఎల్ కార్డులకు 10 కిలోలు చొప్పున పుదుచ్చేరి వ్యాప్తంగా 3.54 లక్షల మందికి బియ్యం పంపిణీ చేసే వారు. జూన్ మాసం కోటా పంపిణీ యానాంలో మొదలైందని పౌర సరఫరాలశాఖ అధికారి మెల్లం గౌతం తెలిపారు.

ముందస్తుగా ఎరువులను సిద్ధం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

రాబోయే దాల్వా సీజన్‌కు డీలర్లు ఎరువులను సిద్ధం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎడిఎ నల్లి దైవకుమార్ అధ్యక్షతన పెద్దాపురం, కిర్లంపూడి మండలాల పరిధిలోని ఎరువులు, పురుగు మందుల డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను సకాలంలో అందించాలన్నారు. ఎంఆర్‌పి ధరలకు మించి అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్దాపురం మండల పరిధిలో 16, కిర్లంపూడి మండల పరిధిలో 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఎఒ కె.సంజయ్‌కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో వాట్సాప్ గ్రీవెన్స్ సేవలు

ప్రజాశక్తి - గండేపల్లి

వాట్సాప్ గ్రీవెన్ఊస సేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని పెద్దాపురం డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి ఎం.శ్యామల సూచించారు. శుక్రవారం మన మిత్రా ప్రచారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మురారి పంచాయతీలో 'ప్రజల చేతిలో ప్రభుత్వం కార్యక్రమం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రీవెన్స్, మనమిత్ర యాప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మండలంలోని హౌస్ టాక్స్ కలెక్షన్స్, తదితర అంశాలపై మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.హరికృష్ణసత్యారెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ ఐఎన్.శ్రీనివాసు, పరిపాలన అధికారి కె.చంద్రరావు, పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకటనల పోస్టర్లను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. బిల్డింగ్ మెటీరియల్ తొలగించి అవసరమగు పల్లపు ప్రాంతాల్లో వేయాలన్నారు. అక్రమ కట్టడాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. మేజర్ డ్రెయిన్లలో పూడికను తీయించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, మేనేజర్ జ్యోతిరాణి, డిఇ డిఎఎస్.ప్రకాశరావు, ఎఇ సుధాకర్, టిపిఒ సిహెచ్.ఫణికుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.ఆదినారాయణ పాల్గొన్నారు.

ఉచిత రక్త పరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మండలంలోని పి. మల్లవరంలో డాక్టర్ విఆర్ఎన్‌బి.ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ మెడో ఫార్మా కంపెనీ ప్రతినిధి షణ్ముఖ పర్యవేక్షణలో ల్యాబ్ టెక్నీషియన్లు 30 మంది మధుమేహ బాధితులకు రూ.1500 విలువైన కొలాస్ట్రాల్ పరీక్ష, మూడు నెలల షుగర్ సరాసరి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఉచిత పరీక్షలకు సహకరించిన కంపెనీ ప్రతినిధులకు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు నిరసనగా వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దవులూరి సుబ్బారావు, పాలిక కుసుమ, చంటిబాబు, పాగా సురేష్ కుమార్, కౌన్సిలర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

1182 హెక్టార్లలో పంట నష్టం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మొంథా తుపాను ప్రభావంతో మండలంలో 1,182 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంతి తెలిపారు. శుక్రవారం పి.మల్లవరంలో పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పొలంబడి నిర్వహిస్తున్న పంట పొలంలో పంటకోత ప్రయోగం చేశారు. నేల వాలిన పొలంలో సైతం వరి పంట ఎకరాకు 30 బస్తాలు దిగుబడిగా వస్తున్నట్లు గుర్తించారు. మండలంలోని 40 చోట్ల ఈ విధమైన క్రాప్ కటింగ్ ప్రయోగాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో రైతు ధూళిపూడి వెంకటరమణ, స్థానిక సర్పంచ్ పంపన రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ఇ.సుకీర్తి, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్టుగా లిటరసీ సెంటర్

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

వాటర్ లిటరసీ సెంటర్‌ను పుతాపురంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపడతామని గోదావరి డెల్టా ఛైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్ తెలిపారు. విశాఖలో జరుగుతున్న సిఐఐ సదస్సులో ఆయన పాల్గొన్నారు. సురక్షితమైన తాగునీరు, అగ్రికల్చర్, ఆక్వాకల్చర్, హార్టికల్చర్‌కు పరిశుభ్రమైన సాగు నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి పిఠాపురం అనుకూలమని సదస్సులో ఆయన వెల్లడించారు. నీటి సంరక్షణ, భూగర్భ జలల నిర్వహణ, నీటి కాలుష్య నివారణకు పిఠాపురంలో ఆవకాశాలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. తమ ప్రాంతంలో లిటరసీ సెంటర్‌ను ఏర్పాటుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం



నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డిడి

కాకినాడ స్థానిక గాంధీ నగర్ శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వై సత్యనారాయణమూర్తి, సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి గునుపూడి సావిత్రి, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే జగన్నాథపురం గ్రంథాలయంలో గ్రంథా లయ వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బి.ఏసుబాబు, మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎం పి.రాజకుమారి పాల్గొని మాట్లాడారు. **పిఠాపురం** స్థానిక శాఖా గ్రంథాలయంలో కౌన్సిలర్ నల్లా రమణమ్మ చేతుల మీదుగా గ్రంథాలయ వారోత్సవం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జి.శ్యామ్‌బాబు పాల్గొని మాట్లాడారు. పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్.వెంకటరాము, ఒబిఎస్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రారంభించారు. గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, గుర్రాల యాకోబు, సింగం బుల్లయ్య, పాఠకులు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** ఉప్పాడ, కొత్తపల్లి గ్రంథాలయాల్లో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. పాఠకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో పాఠకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి బందిల రత్నమణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ అక్కిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కరప** మండలంలోని వేళంగి గ్రంథాలయంలో గంథాలయ అధికారి పాట్నీడి వెంకట రంగయ్య ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాన్ని ప్రారంభించారు. **పెదపూడి** స్థానిక గ్రంథాలయంలో సర్పంచ్ కలవల కృష్ణమూర్తి అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వర్ధన్ పాల్గొన్నారు.

ప్రి స్కూల్ పిల్లల బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం



వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ నాయకులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు దాడి బేబి, అధ్యక్షులు టిఎల్.పద్మావతి మాట్లాడుతూ ప్రీ స్కూల్‌లో పిల్లలు తగ్గిపోతున్నారనే నెపంతో అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేయడం తగదన్నారు. ప్రీ స్కూల్ పిల్లలతో బలోపేతం అవ్వాలంటే మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలన్నారు. మెనూ క్వాంటిటీని పెంచాలని, ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్, బెల్టు, బూట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిల్లలకు గుడ్డు, పాలు, భోజనం మధ్యాహ్నం 12:30 గంటలకే పూర్తవుతుందన్నారు. కానీ పిల్లలు సాయంత్రం నాలుగు గంటల వరకు సెంటర్లలో ఉంటున్నందున వారికి స్నాక్స్, బిస్కెట్స్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నూక రత్నం, నాగేశ్వరి, రామలక్ష్మి, ఎస్‌కె.పాపాయమ్మ, అన్నపూర్ణ, గౌరీ, మణి, తులసి, చంటి, స్నేహలత, లక్ష్మి పాల్గొన్నారు.

సదరం స్లాట్ల బుకింగ్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

వికలాంగుల కోసం సదరం స్లాట్ల బుకింగ్‌ను శుక్రవారం నుంచి పున్హప్రారంభించనున్నట్లు కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. డిసెంబరు నెలాఖరు వరకు కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే వెయిటింగ్ లిస్టులో ఉన్న వారికి స్లాటు బుకింగ్ ఖరారులో తొలి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆ తరువాత కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి స్లాట్లు ఇస్తామని తెలిపారు. సదరం కింద కాకినాడ జిజిహెచ్‌లో ప్రతి మంగళవారం, తుని ఏరియా ఆసుపత్రిలో ప్రతి మంగళవారం, ప్రత్తిపాడు సిహెచ్‌సిలో ప్రతి సోమవారం వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. చూపు మందగించడం, వినికిడి లోపం, మానసిక వైకల్యం, మందబుద్ధిలోపం కేటగిరిల్లో దరఖాస్తు దారులకు ఉన్న వైకల్య శాతాన్ని అనుసరించి వైద్యులు సర్టిఫికెట్లు జారీ చేస్తారని చెప్పారు. వీటికి అనుగుణంగా పింఛన్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుందని అన్నారు. గతంలో వైకల్యం తక్కువగా నిర్ధారణ అయిన వారికి అప్పీల్ అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని వికలాంగులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పుప్పాల కుటుంబానికి దాట్ల పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కాకినాడలో ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పుప్పాల లక్ష్మీనారాయణ భార్య మాధవి, కుమారుడు సాయికృష్ణలను ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు తదితరులు పరామర్శించారు. ఈ పరామర్శలో నాయకులు నడింపల్లి వినోద్, గాదిరాజు సతీష్‌రాజు, ఇందుకూరి సుబ్బరాజు, నడింపల్లి సత్యనారాయణ రాజు ఉన్నారు.

మహిళల సమస్యల పరిష్కారానికే జెఆర్‌సి

ప్రజాశక్తి - జగ్గంపేట

మహిళల సమస్యల పరిష్కారం కోసం జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు ఎపిఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ రిసోర్స్ సెంటర్‌లో ముగ్గురు ఇసి మెంబర్ల కమిటీ ఉంటుం దన్నారు. గృహహింస, ఇబ్బందికర సమస్యలను ఈ కమిటీ తెలుసుకుని వాటిని ప్రతి గురువారం నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ పరిధిలోని సమస్య అయితే అక్కడే పరిష్కరిస్తారని, స్థానికంగా పరిష్కారం కాకపోతే జిల్లా కమిటీకి తెలియజేస్తారన్నారు. జెఆర్‌సి ఉపయోగాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు.

లైంగిక వేధింపులపై మహిళ ఫిర్యాదు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని లింగంపర్తి గ్రామానికి చెందిన లోవ కుమారి అదే గ్రామానికి చెందిన తిరుమలరౌతు దుర్గాప్రసాద్‌పై లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల మూడో తేదీన ఇళ్ల స్థలం కోసం దరఖాస్తు చేసుకునేందుకు పంచాయతీ కార్యాలయానికి వెళ్లానని అన్నారు. దుర్గాప్రసాద్ తన వివరాలు అడిగి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకున్నాడని తెలిపింది. అప్పటి నుంచి నేను జనసేన నాయకుడినని,ఇళ్ల స్థలం ఇప్పిస్తానని, నా కోరిక తీర్చాలని ఫోన్లో అసభ్యంగా మాట్లాడుతున్నట్లు తెలిపింది. అతని నుంచి తనకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరినట్లు ఆమె వెల్లడించింది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

టిటిడి పరకామణి కేసు ప్రధాన ఫిర్యాదు అధికారి సతీష్‌కుమార్ మరణాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని టిటిడి పాలకవర్గం సభ్యులు, ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిట్ విచారణకు వెళ్తున్న సతీష్‌కుమార్‌ను వైసిపి గుండాలు ట్రైన్ కింద పెట్టి హత్య చేశారని భావిస్తున్నట్లు తెలిపారు. వందల కోట్లు దోచేసిన వారే హత్య చేసి, ఆత్మ హత్యగా క్రియేట్ చేశారన్నారు. సతీష్ మరణంపై ప్రభుత్వం నిగ్గు తేల్చాలన్నారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్. అప్పలరాజు, జీను మణిబాబు, పాంగ్రంకి రాంబాబు పాల్గొన్నారు.

ప్లాన్ ప్రకారమే భవన నిర్మాణాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ పరిధిలో తీసుకున్న ప్లాన్ ప్రకారమే భవన నిర్మాణాలను చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. స్థానిక 13వ వార్డులో అనుమతులు లేకుండా భవనం రెండొవ అంతస్తును నిర్మించారని, దాని స్లాబ్ సెంట్రింగ్ వర్క్ సామగ్రిని శుక్రవారం తొలగించినట్లు ఆయన తెలిపారు.